# ఘనంగా కళాంజలి స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవంలో- కాగిత కృష్ణ ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్ మచిలీపట్నం (పెన్ పవర్) అక్టోబర్ 24:**

కళాంజలి యు.పి స్కూల్ కు నూతన భవన ప్రారంభోత్సవం, పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ చేతులమీదుగా ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలు ఇతర అంశాలలో కూడా అభిరుచి కలిగి ఉండాలని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి విద్యార్థులు ఎదగాలంటే లక్ష్యాలని ఏర్పరచుకోవాలి అన్నారు. అలాగే 24 సంవత్సరాలుగా విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న కే. దిలీప్ కుమార్, ప్రసన్న లక్ష్మి లను అభినందించారు. ఎంఈఓ సలోమి మాట్లాడుతూ...విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆశలు ఆశయాలకు అనుగుణంగా విద్య నేర్చుకోవడం పట్ల ఎక్కువ ఆసక్తి చూపించాలని అన్నారు. జిల్లాస్థాయి డ్రాయింగ్ కాంపిటీషన్లో రెండో ద్వితీయ బహుమతి సాధించి కలెక్టర్ డీకే బాలాజీ చేతులమీదుగా బహుమతి అందుకున్న ఆర్. శివ సాయి ప్రసన్నను సేవ్ గర్ల్ చైల్డ్ అంశంలో జరిగిన వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి సాధించి జిల్లా వైద్యాధికారి చేతుల మీదుగా బహుమతి



అందుకున్న బి. మల్లికలను కృష్ణ ప్రసాద్ అభినందించారు. అనంతరం చిన్నారులతో ఆయన ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ, సలోమి , టిడిపి అధ్యక్షులు ఎక్కల శ్యామలయ్య, సీనియర్ నాయకులు




హన్ను ,12వ వార్డు కౌన్సిలర్ శివ పావని , అప్ప కృష్ణా జిల్లా అధ్యక్షులు గౌరీ ప్రసాద్, కార్యదర్శి అజ్మతుల్లా ఖాన్, కళాంజలి ప్రిన్సిపల్ కే. దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వారం పది రోజుల్లో మౌలిక సదుపాయాలకు పరిష్కారం చూపిస్తాను

### బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 24**

బాపట్ల పట్టణంలో ప్యాడ్సన్ పేట ఎన్టీఆర్ నగర్ (జగనన్న కాలనీ) వాసులు త్రాగునీరు, వీధి దీపాలు, రోడ్లు, మురుగునీరు పారుదల,మొదలగు మౌలిక సదుపాయాల విషయంలో కాలనీవాసులు, పడుతున్న సమస్యలను బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి కాలనీలో సందర్శించి స్వయంగా ఈ వర్షాలు వల్ల కాలనీ మునిగిపోయి వారు పడుతున్న సమస్యను చూసి చెల్లించి వీరికి తాత్కాలిక పరిష్కారం చూపాలని ఆలోచించి తక్షణం ఈ కాలనీలో కొన్ని ముఖ్య ముఖ్యమైనటువంటి, సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది, కమిషనర్ ఇచ్చిన హామీకు కాలనీవాసులు ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ కృష్ణారెడ్డి, మరియు మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

## కొండవీడు గ్రామంలో కోతముక్క ఆడుతున్న నలుగురి అరెస్ట్




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 24:**

ఎడ్లపాడు : మండలం పరిధిలోని కొండవీడు గ్రామంలోని డంపింగ్ యార్డ్ వద్ద పోలీసులు దాడులు నిర్వహించి, కోతముక్క ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా పోలీసులు ఈ దాడిని నిర్వహించినట్లు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, డంపింగ్ యార్డ్ వద్ద నలుగురు వ్యక్తులు అక్రమంగా జూదం ఆడుతున్నట్లు సమాచారం అందింది. దీని ఆధారంగా పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 620 నగదును స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై పోలీసులు సంబంధిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలని, ఎవరైనా ఇలాంటి చర్యలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసు అధికారులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## నందివెలుగు రోడ్డులో చలవట్టు నిర్మాణం అత్యవసరం.. ఎమ్మెల్యే నసీర్..



**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 24**

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలని రోడ్లు, భవనాల శాఖ కమిషనర్ కృష్ణబాబును గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ కోరారు. శుక్రవారం మంగళగిరి సెక్రటేరియట్లో రోడ్లు, భవనాల శాఖ కమిషనర్ కృష్ణబాబుకు ఎమ్మెల్యే నసీర్ వినతిపత్రం అందజేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కల్వర్టులు, రోడ్ల నిర్మాణాలపై నివేదిక సిద్ధం చేశామని వివరించారు. వీటికి తగిన అనుమతులు ఇచ్చి సహకరించాలని కోరారు. నందివెలుగు వెళ్లే రోడ్డులోని జాకీర్ హుస్సేన్ నగర్ వద్ద కల్వర్టు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని విన్నవించారు. భారీ వర్షాల సమయంలో ఈ కల్వర్టు వద్ద ముంపు కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మణిపురం బ్రిడ్జి మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే నసీర్ వినతి మేరకు రోడ్లు, భవనాల శాఖ కమిషనర్ సానుకూలంగా స్పందించారు.

# ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ బ్రోచర్ ను ఆవిష్కరించిన.. ఎమ్మెల్యే గళ్ళా మాధవి






**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 24.**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం ఎక్సైజ్ అధికారులతో కలిసి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... నాణ్యమైన మద్యమే వినియోగదారుడికి చేరాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సరికొత్త యాప్ను ప్రవేశపెట్టింది. దుకాణం వద్దే కొనుగోలు చేసిన మద్యం అసలుదనాన్ని వెంటనే చెక్ చేసుకునే వీలు కల్పించే ఈ యాప్ ద్వారా బాటిల్పై ఉన్న హోలోగ్రామ్ స్టిక్కర్ను స్కాన్ చేస్తే ఆ మద్యం బ్రాండ్, సైజు, ధర, తయారీ సంస్థ, ఏ డిపో నుంచి సప్లై అయ్యిందన్న వివరాలు క్షణాల్లో తెలిసిపోతాయి. ఒకవేళ "నాట్ ఫౌండ్ " లేదా "ఇన్వాలిడ్ స్టాక్ " అని వస్తే అది నకిలీ మద్యం అని అర్థం చేసుకోవచ్చు. ఈ వివరాలు వెంటనే ఎక్సైజ్ శాఖ దృష్టికి వెళ్తాయి. ప్రజలు తమ మొబైల్స్లో ప్లే స్టోర్ ద్వారా ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ను డౌన్లోడ్ చేసుకుని సులభంగా వాడుకోవచ్చు. ఈ యాప్ ఎక్సైజ్ శాఖలో పారదర్శకతకు నిదర్శనంగా నిలుస్తుంది" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# చీరాల రైల్వే స్టేషన్లో ఎస్కలేటర్ సేవల ప్రారంభం



**చీరాల, పెన్ పవర్ ,అక్టోబర్ 24**

బాపట్ల జిల్లాలో అత్యంత రద్దీగా ఉండే చీరాల రైల్వే స్టేషన్లో ప్రయాణికుల సౌకర్యార్థం రెండు ఎస్కలేటర్లు ప్రారంభమయ్యాయి. ప్లాట్ఫారమ్ 1 మరియు 3లకు సంబంధించి ఏర్పాటు చేసిన ఈ ఎస్కలేటర్లను నేడు రైల్వే అధికారుల సమక్షంలో ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే మరియు రోడ్డు రవాణా రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, దాంతో చీరాల స్టేషన్ ఆధునిక సదుపాయాలతో రూపుదిద్దుకుంటోందని రైల్వే బోర్డు సభ్యులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన ప్రయాణికుల వెయిటింగ్ హాల్ను కూడా పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ బాపట్ల పార్లమెంట్ కన్వీనర్ బండారు హేమంత్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు వెంకటరమణ, చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ అరవపల్లి కుమార్ ప్రధాన భూమిక వహించారు. చీరాల రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులు మేడికొండ భరణి రావు, పామంజి రాంబాబు, సీనియర్ నాయకులు పింజల భరణి రావు, స్టేట్ కౌన్సిల్ అధ్యక్షుడు శంకర్ శెట్టి నాగేశ్వరరావు, నాయకులు ఏల్చూరి మురళి, డా.తాడివలస దేవరాజ్, దామిశెట్టి శ్రీనివాస్ గుప్తా, మున్నం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం కోసం వైస్సార్సీపీ ప్రజాఉద్యమం



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ అక్టోబర్ 24**

పేద ప్రజలకు ఉచిత వైద్యం అందాలని, పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించాలని కోరుతూ, మెడికల్ కాలేజీల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ అధ్యక్షులు వై యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అక్టోబర్ 28న ప్రజా ఉద్యమం కార్యక్రమం చేపట్టనున్నట్లు వైస్సార్సీపీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండలపార్టీ అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి అధ్యక్షతన వైస్సార్సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించి ఆరోగ్య భద్రత కల్పించేందుకు, పేదవిద్యార్థులకు వైద్య విద్య ద్వారా డాక్టర్లు గా తయారు చేసేందుకు వైస్సార్సీపీ ప్రభుత్వంలో 17మెడికల్ కళాశాలలను వై యస్ జగన్మోహన్ రెడ్డి తెచ్చారాని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం కుటిల బుద్దితో, వైద్య వృత్తిని వ్యాపారంగ మార్చుకుని, మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తుందని ఈ స్వార్ధ లాలూచితనం ప్రజా వ్యతిరేకమని అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటికరణను నిలిపివేయాలంటూ రాష్ట్ర వ్యాపితంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సంబంధిత అధికారులకు వినతిపత్రాల సమర్పణ, ప్రజాఉద్యమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానంపై అవగాహనా కల్పిస్తూ వైస్సార్సీపీ ఉద్యమం చేపట్టిందని అన్నారు. అక్టోబర్ 28న జరిగే ర్యాలీ కార్యక్రమాన్ని అన్ని విభాగాల నాయకులు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమం లోవైస్సార్సీపీ జిల్లా కార్యదర్శి ఒంగోలు మూర్తిరెడ్డి,పట్టణ అధ్యక్షులు కందూరి కాశీ విశ్వానాద్, యం పి పి దొంత కిరణ్ గౌడ్, జడ్పీటీసీ చేదురి విజయ భాస్కర్, రాష్ట్ర రైతు సంఘ నాయకులు యర్రంరెడ్డి వేంకటేశ్వర రెడ్డి,రాష్ట్ర మహిళ నాయకురాలు ఉడుముల అరుణ,సర్పంచ్ రామావత్ అరుణబాయి,సరళ కుమారి, పుల్లల చెరువు, పెద్దారవీడు మండల అధ్యక్షులు దోమకాల వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, పుల్లల చెరువు వైస్ యం పి పి, యస్సి సెల్ నాయకులు లింగంగుంట్ల రాములు,సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కూడా సర్వసభ్య సమావేశం



**పీసీపల్లి, పెన్ పవర్ అక్టోబర్ 24**

సాధారణ సర్వసభ్య సమావేశం రెండవ రోజు కూడా వాయిదా పడింది. సర్వసభ్య సమావేశానికి తగినంత మంది ఎంపీటీసీ సభ్యులు హాజరు కాకపోవడంతో కోరం లేక సమావేశం వాయిదా వేసినట్లు ఎంపీడీఓ జీవి కృష్ణారావు తెలిపారు . సమావేశానికి వచ్చిన ఆ కొంత మంది అధికారులకు తుఫాన్ పరిస్థితులు మరియు భారీ వర్షాల దృష్ట్యా మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులతో ముందస్తు చర్యలపై సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆర్డబ్ల్యూఎస్ ,ఏపీవో ,మండల విద్యాధికారి సంజీవి మరియు శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొనినారు.

## పత్తి పంట నష్టాన్ని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



**కొనకలమిట్ల పెన్ పవర్ అక్టోబర్ 24**

ఇటీవలి వర్షాలతో పత్తి పంటకు జరిగిన నష్టాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు శుక్రవారం స్వయంగా పరిశీలించారు. మండలంలోని మునగపాడు మరియు వెలిగండ్ల,నాగరాజు కుంట గ్రామాల్లో పత్తి పంటను పరిశీలించారు.పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి రెండు రోజుల్లో నివేదిక సమర్పిస్తామని అన్నారు. మండలంలో మొత్తం 826 ఎకరాలలో పత్తి పంట సాగు చేసినట్లు తెలిపారు.గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పత్తితో పాటు మినుము,బొబ్బర్ల పంటలు కూడా తీవ్ర దెబ్బతిన్నాయని ఆయన అన్నారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో పంట నష్టాన్ని ఖచ్చితంగా అంచనా వేసి రైతులకు తగిన సహాయం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు,వ్యవసాయ శాఖ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## మాదాల వారి పాలెం లో పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**పొదిలి, పెన్ పవర్, అక్టోబర్ 24**

మండలంలోని మాదాల వారి పాలెం గ్రామంలో పంటలను శుక్రవారం నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాసరావు పరిశీలించారు. గత నాలుగు రోజుల నుండి మండలంలో వర్షాలు ఉధృతంగా కురుస్తున్నందున పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు ఆయా పంటలను కాపాడుకునేందుకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి వివరించారు. అధిక వర్షాల వల్ల నష్టపోయిన పంటలను త్వరలో పరిశీలించడంతోపాటు అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



